RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 290 పేజీలు : 6 వెల: రూ : 2 శనివారం, 9 - మార్చి 2024

### నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

# ఇక ఏటా జాబ్ క్యాలెండర్




హైదరాబాద్, మార్చి 8 వాస్తవ తెలంగాణ న్యూస్: తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఏళ్లకు ఏళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సీ తరహాలో నిర్ణీత కాలవ్యవధితో ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయనుంది. ఇకపై ఏటా జనవరి 1వ తేదీన టీఎస్‌పీఎస్సీ, గురుకుల, పోలీసు, వైద్య నియామక బోర్డుల ఆధ్వర్యంలో జాబ్ క్యాలెండర్లు ప్రకటించాలని ప్రభుత్వం భావిస్తోంది. టీఎస్పీయస్సీ గ్రూప్-1, 2, 3, 4లతో పాటు అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాల ఖాళీల వివరాలను ప్రకటనలు వెలువరించడం వల్ల నిరుద్యోగులు ప్రణాళికాబద్ధంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో ప్రామాణిక రాష్ట్రస్థాయి ముసాయిదా జాబ్ క్యాలెండర్‌ను సిద్ధం చేస్తున్నారు. దీన్ని త్వరలోనే ప్రభుత్వ అనుమతి కోసం పంపించనుంది. ప్రభుత్వం అనుమతి వచ్చిన వెంటనే.. ఈ ఏడాది నుంచే జాబ్ క్యాలెండర్ అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరహాలో ఏటా తెలంగాణలో కూడా రాష్ట్ర జాబ్ క్యాలెండర్ విధానాన్ని అమల్లోకి తీసుకువస్తామని కొత్త ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించింది. ముందుగా ప్రకటించిన ప్రకారంగా ఆయా విభాగాల్లోని రాష్ట్రస్థాయి ఉద్యోగాలకు ప్రామాణిక జాబ్ క్యాలెండర్ సిద్ధం చేయాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది. జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన తరువాత ఏ నెలలో ఏ నోటిఫికేషన్ ఇస్తారు.. ఏయే నెలల్లో పరీక్షలు జరుగుతాయి.. నియామక ప్రక్రియ ఎప్పుడు పూర్తవుతుందనే విషయాలను అందులో స్పష్టంగా తెలియజేస్తారు. జాబ్ క్యాలెండర్‌లో ఇచ్చిన తేదీల మేరకు ఆయా గడువు తేదీల్లోగా నియామకాలు పూర్తవుతాయి. దీనిపై ప్రభుత్వ విభాగాధిపతుల సలహాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తీసుకుంటోంది. సర్వీసు నిబంధనలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడంతోపాటు, ఖాళీల గుర్తింపు, ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవడంలో ఎదురయ్యే ఇబ్బందులు వంటి తదితర అంశాలను తెలుసుకుంటోంది. జాబ్ క్యాలెండర్ అమల్లోకి వస్తే.. టీఎస్‌పీఎస్సీ, పోలీసు, గురుకుల, వైద్యఆరోగ్య నియామక బోర్డుల నుంచి యేటా ఉద్యోగ ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది.

# శ్రీశైలంలో మాత్రమే జరిగే పాగాలంకరణ సేవ



వాస్తవ తెలంగాణ న్యూస్: మహాశివరాత్రి వేడుకల సందర్భంగా శ్రీశైలంలో పాగాలంకరణకు ప్రత్యేక విశిష్టత ఉంది. శైవ క్షేత్రాల్లో మరెక్కడా జరగని విధంగా శ్రీశైల జ్యోతిర్లింగమూర్తికి మూడు తరాలుగా చేపడుతోన్న అద్వితీయ సేవనే ఈ పాగాలంకరణ. శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో లింగోద్భవకాలాన జరిగే పాగాలంకరణకు ఎంతో విశిష్టత ఉంది. శ్రీగిరి పర్వతాన స్వయంభువై వెలిసిన మల్లికార్జునుడు శ్రీలింగచక్రవర్తిగా ప్రస్తుతించబడుతున్నాడు. ఆగమ శాస్త్రాల్లోని రాజోపచారాల్లో ఛత్రం, చామరం, వాహనం, నృత్యం, గీతం, వాద్యం, మకుటం వంటి ఉపచారాలు నిర్వహించడం సహజం. వీటిలో మకుటం అంటే కిరీటం. దీనికి బదులు తలపాగాను సైతం వినియోగిస్తున్నారు. తాత్వికపరంగా భూమి, నీరు, నిప్పు, గాలి, ఆకాశం అనే పంచభూతాలతో ప్రపంచం నిండి ఉంది. పంచభూతాలకు ప్రతీకగా స్వామివారి గర్భాలయ విమాన గోపురానికి మధ్యలో ఉన్న ప్రధాన కలశంతో పాటు నలుమూలలా ఉన్న నాలుగు కలశాలు అని చెప్పవచ్చు. అలాగే వృషభం ధార్మికతకు ప్రతీక అయితే గర్భాలయ ముఖమండంపై ఉన్న నవ నందులు, ఐదు కలశాలకు కలిపి పాగా చుట్టబడుతుంది. 14 లోకాల్లో మల్లన్న అనుగ్రహం పరిపూర్ణంగా ఉండాలని లోకకళ్యాణాన్ని కాంక్షిస్తూ నిర్వహించే సేవ ఇది. ప్రకాశం జిల్లా హస్తినాపురానికి చెందిన పృథ్వీ వెంకటేశ్వర్లు అనే భక్తుడి కుటుంబం మూడు తరాలుగా శ్రీశైల మల్లన్నకు పాగాను అలంకరిస్తున్నది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామివారి కళ్యాణానికి ముందు పెండ్లి కుమారుడికి తలపాగా చుట్టే ఆచారశైలిని అనుసరించి పృథ్వీ వెంకటేశ్వర్లు కుటుంబం తరతరాలుగా పాగాలంకరణ సేవ చేస్తున్నారు. ఏడాది పాటు దీక్షలో ఉండి రోజుకు ఒక మూర చొప్పున 365 రోజులు పాగా వస్త్రాన్ని నేస్తారు. మహాశివరాత్రి పర్వదినాన చిమ్మ చీకట్లో దిగంబరులై స్వామివారి గర్భాలయ విమాన కలశాలు, ముఖమండవ నవనందులను కలుపుతూ పాగాలను అలంకరిస్తారు. మహాశివరాత్రి రోజున మల్లన్న స్వామికి నిర్వహించే పాగాలంకరణను దర్శించడం ద్వారా పరమేశ్వరుడి అనుగ్రహం కలిగి.. ఆ ఏడాదంతా శుభాలు చేకూరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. అందుకే శ్రీశైలం క్షేత్రానికి వచ్చి అశేష భక్తజనం ఈ ఘట్టాన్ని తిలకిస్తారు.

# జనసేన సీట్లపై చంద్రబాబు స్పష్టత



వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ లో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం %--% జనసేన పార్టీలు ఉమ్మడిగా బరిలోకి దిగుతున్నాయి. ఇప్పటికే రెండు పార్టీలు ఎన్నికల కోసం అన్ని రకాలుగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి. ఒకవైపు టీడీపీ -జనసేన పొత్తులో ఉండగా భారతీయ జనతా పార్టీ కూడా కలిసొచ్చే అవకాశాలు ఉన్నట్లు రెండు పార్టీల నేతలు స్పష్టం చేస-్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బీజేపీతో పొత్తుల విషయంలో స్పష్టత కోసం ఇప్పటికే ఢిల్లీలో మకాం వేశారు. ఇక టీడీపీ %--% జనసేన పొత్తులో భాగంగా జనసేన 24 అసెంబ్లీ, మూడు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేస్తుందని పవన్ కళ్యాణ్ ప్రకటించారు.. దానికి తగ్గట్టుగానే ఏయే స్థానాల్లో పోటీ చేయాలనే దానిపై రెండు పార్టీలు అధినేతలు అనేకమార్లు సమావేశమై కసరత్తు పూర్తి చేశారు. మొదటి విడత అభ్యర్థుల ప్రకటనలో భాగంగా తెలుగుదేశం పార్టీ 94 అసెంబ్లీ స్థానాలకు, జనసేన పార్టీ ఐదు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మొత్తం 99 స్థానాలకు రెండు పార్టీలు అధినేతలు సీట్ల ప్రకటన చేశారు. అయితే మొదటి విడతలు జనసేన కేవలం ఐదు స్థానాలకు మాత్రమే అభ్యర్థులను ప్రకటించింది. దీంతో మిగిలిన 19 స్థానాలు ఎక్కడెక్కడ అనే ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే కొన్ని స్థానాలపై స్పష్టత వస్తున్నప్పటికీ స్థానికంగా టీడీపీ %--% జనసేన నాయకుల మధ్య ఇబ్బందులు రాకుండా ఉండాలనే ఉద్దేశంతో రెండు పార్టీలు అధినేతలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మొదట విడత అభ్యర్థుల ప్రకటన తర్వాత కొన్ని స్థానాల్లో టిడిపి జనసేన అభ్యర్థుల మధ్య గందరగోళం నెలకొంది. మరికొన్ని స్థానాల్లో సీనియర్లకు టిడిపి సీట్లు దక్కలేదు. దీంతో గందరగోళం నెలకొన్న స్థానాలతో పాటుగా సీట్లు దక్కని సీనియర్ నేతలను చంద్రబాబు పిలిపించి సర్ది చెప్పి పంపించారు. అధికారంలోకి రాగానే కచ్చితంగా న్యాయం చేస్తామంటూ హామీ ఇచ్చి పంపించేశారు అయితే జనసేన ఎక్కడెక్కడ పోటీ చేస్తుందని స్థానాలపై కూడా చంద్రబాబు టిడిపి నేతలకు స్పష్టత తీస్తూ వస్తున్నారు. మరోవైపు టిడిపిలోనే సీట్ల కేటాయించిన స్థానాల్లో ఉన్న ఇతర ఆశావాహులకు సైతం చంద్రబాబు స్వయంగా మాట్లాడి సర్ది చెబుతున్నారు దాంట్లో భాగంగా మరొక 12 అసెంబ్లీ స్థానాల టిడిపి ఇన్ చార్జిలతో చంద్రబాబు ఫోన్లో మాట్లాడారు..ఆయా స్థానాలను జనసేనకు కేటాయించినట్లు పరోక్షంగా వారికి స్పష్టం చేశారు..అభ్యర్థి ఎవరైనా కలిసి పని చేయాలంటూ కూడా చంద్రబాబు సూచించారు.

# హైలైట్స్

## తెలంగాణ భవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవం..

### పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత, సబిత

హైదరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్: హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి, పెద్ద ఎత-్తున మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. తెలంగాణ ఆడబిడ్డలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల అభ్యున్నతికి కేసీఆర్ కృషి చేశారని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, రుద్రమదేవిలా మహిళలు పోరాటం చేయాలన్నారు. అంతకుముందు.. 'ఆడదంటే అబల కాదు సబల అని నిరూపించి మహిళా హక్కుల పోరాటాలకు స్ఫూర్తినింపిన మహిళా దినోత్సవం నేడు. ఆ స్ఫూర్తిని ఎత్తిపడుతూ హక్కులను సాధించుకుందామని తెలియజేస్తూ నారీ లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.' అని సామాజిక మాధ్యమం ఎక్స్

## ప్రముఖ విద్యావేత్త, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి



వాస్తవ తెలంగాణ న్యూస్: సతీమణి సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము . సుధామూర్తిని ఎగువ సభకు నామినేట్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ మేరకు సుధామూర్తికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ కావడం సంతోషకరమైన విషయమన్నారు. సామాజిక సేవలో సుధామూర్తిది స్ఫూర్తిదాయక ముద్ర అని కొనియాడారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్య సహా విభిన్న రంగాలకు సుధా జీ చేసిన కృషి అపారమైనదని ప్రశంసించారు. సుధామూర్తి లాంటి వ్యక్తి రాజ్యసభలో ఉండటం నారీ శక్తికి ఒక శక్తివంతమైన నిదర్శనం అని కొనియాడారు. ఎగువ సభకు నామినేట్ అయిన సుధామూర్తికి శు

## కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక ఆహ్వానం..



హైదరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక ఆహ్వానం అందింది. దేశంలోనే అత్యుత్తమ ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో మొదటి వరుసలో నిలిచే ఐఐటీ మద్రాస్ తమ విద్య సంస్థలో జరిగే అంట్రపెన్యూరల్ సమ్మిట్ అనే కార్యక్రమంలో ప్రసంగించాల్సిందిగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. ప్రతి ఏటా ఐఐటీ మద్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించే అంట్రపెన్యూరల్ ఫెస్టివల్ ఈ- సమ్మిట్ లో కీలకోపన్యాసం చేయాలని కోరింది. ఐఐటీ మద్రాస్‌లో ప్రతి ఏటా నిర్వహించే ఈ- సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి అంట్రపెన్యూరల్ రంగంలో కీలకమైన వ్యక్తులను, సంస్థల అధిపతులను, పాలసీ మేకర్లను, ప్రముఖ వ్యక్తులను ఆహ్వానిస్తుంది. కేటీఆర్‌కున్న అపారమైన అనుభవాన్ని పురస్కరించుకొని, భవిష్యత్తు అంట్రపెన్యూరల్ ఔత్సాహికులకు దిశా నిర్దేశం చేయాల్సిందిగా కేటీఆర్‌కు పంపిన ఆహ్వానంలో ఐఐటీ మద్రాస్ పేర్కొంది. ఐఐటీ మద్రాస్ విద్యార్థులు ప్రతిఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దేశంలోనే అంతర్జాతీయ గుర్తింపు ఐఎస్ఓ సర్టిఫికేషన్ కలిగిన ఏకైక కార్యక్రమంగా నిలిచింది. రేపు, ఎల్లుండి జరగనున్న ఈ కార్యక్రమానికి హాజరై ప్రసంగించాల్సిందిగా కేటీఆర్‌కు పంపిన ఆహ్వానంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి పీయ-ూష్ గోయల్, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఒకరైన క్రిస్ గోపాలకృష్ణన్, హెచ్‌సీఎల్ సహ వ్యవస్థాపకులు అజయ్ చౌదరి వంటి ప్రముఖులు హాజరై ప్రసంగించనున్నట్లు ఐఐటి మద్రాస్ తెలిపింది.

# శ్రీశ్రీశ్రీ కీసర రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, మార్చి 8( వాస్తవ తెలంగాణ ): మహాశివరాత్రి పర్వదినాన్ని



పురస్కరించుకొని శుక్రవారం మేడ్చల్ నియోజకవర్గం కీసర గుట్ట దేవాలయం లో శ్రీశ్రీశ్రీ కీసర రామలింగేశ్వర స్వామిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దర్శించుకున్ని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శివరాత్రి రోజు భగవంతుని స్మరించికోవడం ఎన్నో జన్మల పుణ్యమన్నారు. ప్రతిఒక్కరూ భక్తిభావం పెంచుకోవాలన్నారు. స్వామివారి ఆశీస్సులు కృప కటాక్షాలు ప్రజలందరికి ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం సొలిస్ హాస్పటల్ వారు ఏర్పాటు చేసిన పాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభంచారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కాసం మహిపాల్ రెడ్డి, ఆకుల మహేందర్, కిషోర్ , మహేష్, కిరణ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

# రైజింగ్ స్టార్స్ బాక్స్ క్రికెట్ క్లబ్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





కాప్రా, మార్చి 8( వాస్తవ తెలంగాణ): కాప్రా డివిజన్ ఎల్లారెడ్డి గూడ హనుమాన్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రైజింగ్ స్టార్స్ బాక్స్ క్రికెట్ క్లబ్ ను శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ క్రికెట్ క్లబ్ క్రీడాకారులను తీర్చిదిద్ది ఆదర్శంగా నిలవాలని క్రికెట్ ఆటగాళ్లకు అండగా నిలిచి సరి అయిన తర్ఫీదుని ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ నిర్వహకులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వరరావు, నేమూరి మహేష్ గౌడ్, ఎదుల్ల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిస్తున్న "ఈస్ట్ హైదరాబాద్ "

**-రూపురేఖలు మారుతున్న "తూర్పు" ప్రాంతం**

**-ఉపాధి -టూరిజంతో అగ్రగామిక గా వరంగల్ హైవే**



ఇప్పుడు ఈస్ట్ హైదరాబాద్ వికసిస్తుంది. హైదరాబాద్ అభివృద్ధి అంటే కేవలం వెస్ట్ ప్రాంతానికే పరిమితం అనుకున్నవారికి "లుక్ ఈస్ట్ "వరప్రసాదంగా మారనున్నది .గచ్చిబౌలి, నార్సింగ్ , మంచిరేవుల ప్రాంతాలకు దీటుగా "హైదరాబాద్ ఈస్ట్" ప్రాంతం అభివృద్ధి కానున్నది. తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ కు నాలుగు వైపుల అభివృద్ధి జరగాలనే ప్రభుత్వా నిర్ణయాలకు తోడుగా వరంగల్ జాతీయ రహదారికి ఉన్న కొన్ని ప్రత్యేకతల మూలంగా ఈ ప్రాంతం ఉప్పల్ నుంచి ప్రారంభమై యాదాద్రి.. ఆలేరు వరకు శరవేగంగా అభివృద్ధి చెందబోతుంది.ఇన్ఫోసిస్ తో ప్రారంభం.. ఫ్లై ఓవర్ తో శరవేగం ఈస్ట్ హైదరాబాదు లో ఒకప్పుడు ఉప్పల్ వరకే పరిమితమైన హైదరాబాద్ అభివృద్ధి నేడు మేడిపల్లి ,బోడుప్పల్ ,పోచారం, అన్నోజిగూడ ఘట్కేసర్ వరకు విస్తరించింది. ఈ ప్రాంతంలో ఇన్ఫోసిస్ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 25వేల మందికి ఉపాధి అవకాశాలు రాగా ఈ క్యాంపస్ లోనే ఏర్పాటు చేసిన కాగ్నిజెంట్, రేహేజా ఐ టి పార్క్ ,జెన్ ప్యాక్ వంటి సంస్థలతో మరికొన్ని వేల ఉద్యోగాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ ప్రాంతంలో ఐటీ సంస్థల రాకతో నిర్మాణరంగం శరవేగంగా పొల్చుకుంది ఒకప్పుడు కేవలం ఇండిపెండెంట్ ఇండ్లకే పరిమితమైన అన్నోజిగూడ పోచారం ప్రాంతాలు బహుళ అంతస్తుల భవనాలతో మరో నార్సింగ్ లాగా మరో గచ్చిబౌలి లాగా కనిపిస్తున్నాయి. రైల్వే "టెర్మినల్" రాకతో మరింత ఊపు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు వస్తున్న రైళ్ల రాకపోకల సంఖ్యను తగ్గించడానికి రైల్వే శాఖ నగరం నలుమూలల టెర్మినల్ లను ఏర్పాటు చేయడానికి కృషి చేసింది. అందులో భాగంగా ఈస్ట్ వైపున చర్లపల్లి లో భారీ బడ్జెట్ తో రైల్వే శాఖ 90% పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధంగా చర్లపల్లి టెర్మినల్ను ఉంచింది. ఈ చర్లపల్లి టెర్మినల్ త్వరలో ప్రారంభానికి సిద్ధంగా ఉండటంతో వరంగల్ రూట్లో వచ్చి పోయే సుమారు 25 రైళ్లను ఇక్కడికే పరిమితం చేయనున్నారు .దీంతో ఘట్కేసర్ ,ఔటర్ రింగ్ రోడ్, అన్నోజిగూడ, చర్లపల్లి ప్రాంతాలలో పలు లాడ్జీలు, హోటల్లు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థలు స్థలాల కోసం వెతుకుతున్నాయి. ఈ టెర్మినల్ రాకతో ఘట్కేసర్, రాంపల్లి, అన్నోజిగూడ, నారపల్లి ప్రాంతాలు వ్యాపార కేంద్రాలకు నిలయంగా మారి ధరలు అధికంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఆకర్షనీయంగా" ఎయిమ్స్" టవర్స్ ఈస్ట్ ప్రాంతంలో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు బీబీనగర్ "ఎయిమ్స్" (ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్). ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వము తెలంగాణ నూతన రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత కేటాయించింది. ఆనాటి నుంచి పనులు ప్రారంభించి పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే ఎంబిబిఎస్ మూడో సంవత్సరం విద్యాభ్యాసం ఈ కళాశాలలో కొనసాగుతుంది. దీనితో విద్యార్థులతో, ఔట్ పేషెంట్ విభాగంతో ఎయిమ్స్ ప్రాంతం బిజీగా మారింది. ఎయిమ్స్ ప్రాంగణంలో స-ుమారు 720 కోట్ల రూపాయల తో చేపట్టిన ఐదు ఎత్తైన (18 ఫ్లోర్ల )"టవర్స్" ఈ ప్రాంతంలో ఆకర్షణీయంగా కనిపిస్తూ మరో గచ్చిబౌలి లాగా దర్శనమిస్తున్నాయి. మొత్తం ఎయిమ్స్ లో నిర్మాణాలు పూర్తీ అయ్యి పూర్తిస్థాయిలో పనిచేస్తే సుమారు 5000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ ప్రాంతంలో నివాస యోగ్యానికి అనువైన ఇంటి నిర్మాణాలు కావలసి ఉంది. అందుకే ఔషపూర్ ,బీబీనగర్, కొండమడుగు ,ఘట్కేసర్ ప్రాంతాలలో ఇంటి నిర్మాణాలు విల్లాలు శరవేగంగా బిల్డర్లు నిర్మిస్తున్నారు .దీనితో ఓపెన్ ప్లాట్ లకు మంచి గిరాకీ ఈ ఏరియాలో పెరిగింది. "స్వర్ణ గిరి"తో పునీతం కానున్న "ఈస్ట్ హైదరాబాద్" ఈస్ట్ హైదరాబాదులో ఇప్పటికే ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట (యాదాద్రి) ఉండగా భువనగిరి ప్రాంతంలో మానేపల్లి హిల్స్ లో మానేపల్లి రామారావు దంపతులు నిర్మించిన "స్వర్ణగిరి" శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రారంభం కావడంతో 'ఈస్ట్ హైదరాబాద్ ' భక్తులతో కిటకిటలాడుతుంది. చిన్న తిరుపతిగా ,తెలంగాణ తిరుపతిగా "స్వర్ణగిరి" దేవాలయంలో దేవాలయం అభివృద్ధి చెందబోతుందని పలువురు భక్తులు అభిప్రా-యపడుతున్నారు. హిల్స్ పైన ఎంతో ఆకర్షణీయంగా సుమారు 8 సంవత్సరాల పాటు నిర్మాణం చేపట్టిన ఈ దేవాలయం హైదరాబాదుకు అతి సమీపంలో ఘట్కేసర్ ఓఆర్ కు కేవలం 20 కిలోమీటర్ల దూరం ఉండటంతో లక్షలాదిగా భక్తులు తరలి రానున్నారు .స్వర్ణ గిరి దేవాలయం మూలంగా ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందే అవకాశం ఉన్నందున రియాల్టీకి మంచి ఊపు రానున్నదని పలువురు రియల్ ఎస్టేట్ విశ్లేకులు అభిప్రాయపడుతున్నారు. పర్యాటక కేంద్రంగా" భువనగిరి కోట"

వరంగల్ హైవేలో భువనగిరి పట్టణంలో ఉన్న పురాతన "కోట" పర్యాటక కేంద్రంగా మారబోతుంది .కేంద్ర ప్రభుత్వం పర్యాటక శాఖ నిధుల నుంచి సుమారు 69 కోట్లు మంజూరు చేసి పురాతన 'కోట'ను అభివృద్ధి చేయనున్నది .నిజాం కాలం నాటి భువనగిరి కొండ (గుట్ట) పైన ఉన్న ఈ కోటకు ప్రత్యేక విశిష్టత ఉంది. నిజాం రాజు ఇక్కడి నుంచి పరిపాలన కొనసాగించేవాడని ,ఈ భువనగిరి కోట నుంచి నగరంలోని గోల్కొండ కోట వరకు సొరంగ మార్గం ఉండేదని చరిత్రకారులు చెబుతుంటారు. నిజాం పరిపాలన అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఈ కోటను కేంద్రంగా చేసుకొని పరిపాలన కొనసాగించేవాడని పలువురు చరిత్రకారులు తెలుపుతున్నారు. ఇలాంటి పురాతన కోటను పర్యాటక కేంద్రంగా చేయడంలో భాగంగా "రోప్ వే "ఏర్పాటు చేయడం, పార్కులను అభివృద్ధి చేయడం వంటి అభివృద్ధి పనుల ద్వారా సహజసిద్ధంగా బండ పైన ఉన్న కోటను సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు. దీని మూలంగా వ్యాపార సముదాయాలు పెరిగి రియల్ ఎస్టేట్ బాగా పెరిగే అవకాశాలు ఉన్నాయి.తెలంగాణ ఆరాధ్య దైవం "యాదాద్రి" తెలంగాణలో అత్యంత మన్ననలు ,పేరు ప్రతిష్టలు ఉండి తెలంగాణ ఆరాధ్య దేవాలయంగా పేరుగాంచిన యాదగిరిగుట్ట పురాతన కాలం నుంచి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ భక్తులు దర్శించుకునే దేవాలయం గా యాదగిరిగుట్టకు పేరు ప్రతిష్టలు ఉన్నాయి. అలాంటి పురాతన యాదగిరిగుట్టను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అధికారం చేపట్టిన కేసీఆర్ దేవాలయాన్ని పునర్ నిర్మాణం చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. యాదగిరిగుట్టను "యాదాద్రి"గా నామకరణం చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధునీకరించడంతో ఈ ప్రాంతమంతా అభివృద్ధి వైపు పరుగులు తీసింది. యాదాద్రిని దర్శించుకోవడానికి లక్షలాది సంఖ్యలో తెలంగాణ ప్రజలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్గడ్ ,ఆంధ్ర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. దీనికి తోడు హైదరాబాదు మహానగరం యాదాద్రి కి అతి దగ్గరలో ఉండటంతో నగరం నుంచి వేల సంఖ్యలో వీకెండ్ లో భక్తులు యాదాద్రి వైపు పరుగులు తీస్తున్నారు. పెరుగుతున్న యాంత్రిక జీవితానికి భిన్నంగా ఆహ్లాదాన్ని, పచ్చదనాన్ని ఆస్వాదించడానికి యాదాద్రిని దర్శించుకున్న అనంతరం ఇక్కడ "వీకెండ్ ఫామ్ హౌస్" ల కోసం అన్వేషిస్తున్నారు. యాదాద్రి దేవాలయం తో పాటు మెడికల్ కాలేజీ, బస్ డిపో నిర్మాణం ,ఇండస్ట్రియల్ ఏరియా అభివృద్ధి ,బస్వాపురం రిజర్వాయర్, బృందావన్ పార్క్, శిల్పారామం, రెసిడెన్షియల్ సూటు వంటి అభివృద్ధి పనులు చేపట్టడంతో యాదాద్రి మరింత వెలుగులోకి వచ్చింది . "యాదాద్రి" దేవాలయం ప్రారంభం కావడంతో ప్రైవేట్ సంస్థలు, రియల్ ఎస్టేట్ సంస్థలు పదుల సంఖ్యలో రిసార్ట్స్ లను ప్రారంభించడం, వీకెండ్ ఫామ్ హౌస్ కట్టడం, సూట్ హౌస్ ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయడం వంటి అభివృద్ధి పనులు చేపట్టారు.దీనితో హైదరాబాద్ తర్వాత యాదాద్రి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఇస్కాన్ . జైన్ మందిర్లతో మరింత ఊపు

యాదాద్రి ప్రాంతంలోని బహుపేట .మాసాయిపేట గ్రామ సరిహద్దులలో హరే రామ హరే కృష్ణ సంస్థ ఇస్కాన్ టెంపుల్ నిర్మాణం చేయడం, వేద పాఠశాలను ప్రారంభించడం, ఇంటర్నేషనల్ స్కూలు ప్రారంభించడం వంటి అభివృద్ధి పనులతో ఆకర్షించగా. పురాతన కాలం నాటి జైన్ మందిర్ పలువురిని విశేషంగా ఆకర్షిస్తోంది.ఇలాంటి అనేక ప్రత్యేకతలు ఉన్న ఈస్ట్ హైదరాబాద్ ఇప్పుడు ఇన్వెస్టర్లను విశేషంగా ఆకర్షిస్తుంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ అంటే కేవలం వెస్ట్ ప్రాంతమే కాదు ఈస్ట్ కూడా అత్యంత అనువైన ప్రాంతంగా ఇన్వెస్టర్లకు ఇప్పుడు కనబడుతుంది. దీనితో హైదరాబాదు రియల్టీ లో వెస్ట్ ప్రాంతం తర్వాత ఎక్కువ మంది కస్టమర్లను ఆకర్షిస్తున్న ప్రాంతంగా ఈస్ట్ హైదరాబాద్ నిలిచింది. కావున హైదరాబాదు రియల్ ఎస్టేట్లో ఇన్వెస్ట్ చేయాలనుకునే ఔత్సాహిక పెట్టుబడుదారులు ఈస్ట్ వైపు తమ పెట్టుబడులను పెడితే తప్పకుండా ఆశించిన ఫలితాలు వస్తాయని అభిప్రాయపడుతున్నాం. ఎం .ఎన్ (ప్రముఖ రియల్ ఎస్టేట్ విశ్లేషకుడు)

# నాచారం లో పరమేశ్వర్ రెడ్డి పూజలు





నాచారం, మార్చి 8( వాస్తవ తెలంగాణ ): నాచారం మహంకాళమ్మ దేవాలయం లోని శివాలయం లో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పూజలు చేశారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పు-రస్కరించుకొని శుక్రవారం నాచారం లో కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో నాచారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్ , సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ సీనియర్ నాయకులు శ్రీ కృష్ణారెడ్డి, రామ్ రెడ్డి, బండారి రఘు , బద్రయ్య, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, మహేష్ యాదవ్, నూతలకంటి రాజు, మామిడాల రాజ్ రెడ్డి, సి కృష్ణా రెడ్డి, ఇ వెంకట్ రెడ్డి, ప్రేమ్ కుమార్ గౌడ్, గోడల్లి శ్రీ హరి, కటంగురి శ్రీనివాస్ రెడ్డి, గద్ద క్రాంతి, ఎన్ ఎస్ యు ఐ నాచారం డివిజన్ ప్రెసిడెంట్ గౌడెల్లి రాకేష్, కొప్పోజి ప్రవీణ్ చారి, బండారం మధు గౌడ్,మామిడాల సంతోష్ రెడ్డి, రాకేష్, నరేష్, ,నరేష్ ,శ్రావణ్ గౌడ్ , శేఖర్ ,రాకేష్, నరేష్ , టి అశోక్, వెంకటేష్, మహిళా కాంగ్రెస్ నాయకులు సుజాత , పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

# బీమా శంకర్ జ్యోతిర్లింగాన్ని దర్శించుకున్న గుడి స్వర్ణ మధుసూదన్ రెడ్డి దంపతులు



ఉప్పల్, మార్చి 8( వాస్తవ తెలంగాణ ):మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ద్వాదశ జ్యోతిర్లింగాలలో గల సహ్యాద్రి పర్వత శ్రేణులలో భీమా శంకర్ జ్యోతిర్లింగాన్ని జి ఎం ఆర్ ట్రస్ట్ చైర్మన్ గుడి స్వర్ణ మధుసూదన్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గుడి స్వర్ణ మధు-సూదన్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ శివరాత్రి రోజు బీమా శంకర్ జ్యోతిర్లింగాన్ని దర్శించుకుని భగవంతుని స్మరించికోవడం ఎన్నో జన్మల పుణ్యమన్నారు.ప్రతిఒక్కరూ భక్తిభావం పెంచుకోవాలన్నారు.



# రామంతాపూర్ లో పరమేశ్వర్ రెడ్డి పూజలు





రామంతపూర్, మార్చి 8 ( వాస్తవ తెలంగాణ ): రామంతాపూర్ శివాలయం లో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పూజలు చేశారు.మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రామంతాపూర్ శివాలయం లో పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో తౌఫిక్ ,సుర్వి మురళి గౌడ్ ,ఆకారపు అరుణ్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,గరిక సుధాకర్ ,భాస్కర్ గంగపుత్ర ,సతీష్ గౌడ్ ,సత్తి రెడ్డి ,సందీప్ ,స్వామి ,తిక్క రెడ్డి ,బాబు రావు ,సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతుల పూజలు





ఉప్పల్, మార్చి 8 ( వాస్తవ తెలంగాణ ): మహా శివరాత్రి పురస్కరించుకొని ఉప్పల్ భరత్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం సందర్శించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని రజిత పరమేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు.నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరిగ జంగీర్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,బండారి రామ్ ,కాయల సీను ,ప్రశాంత్ రెడ్డి ,నవీన్ ,శివ ,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# బాక్స్ క్రికెట్ ఫుట్బాల్ గ్రౌండ్ ను ప్రారంభించిన -మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్ (జిహెచ్ఎంసి): అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్లో ఫుల్ టాస్ బాక్స్ క్రికెట్ మరియు ఫుట్బాల్ అకాడమీ ప్రారంభించిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ నిర్వాహకులు నరసింహ శివరాత్రి శుభ సాయంత్రం వేళ బాక్స్ క్రికెట్ ఫుట్బాల్ గ్రౌండ్ ఓపెన్ చేసినందుకు సంతోషపడ్డాను అని మైనంపల్లి హనుమంతరావు తెలియపరిచారు. చిన్నపిల్లలకు క్రీడాకారులకు ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డాడు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, పుట్నాలకృష్ణ,దేవేందర్, వెంకటేష్,నక్క పెంటయ్య, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కన్నులపండుగగా మల్లెంకొండేశ్వర బ్రహ్మోత్సవం





మర్రిపాడు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :శివరాత్రి పర్వదినం సందర్భంగా పడమటనాయుడుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ మల్లెం కొండేశ్వరాస్వామి ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో ఆలయ ధర్మకర్త జనర్దన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పంచామృతాలతో శివలింగానికి అభిషేకం చేశారు. ఆలయ అర్చకులు శివపార్వతుల విగ్రహాలకు పట్టువస్త్రాలు అలంకరించి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలతో పాటు శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా చీర్ల చిన్నారెడ్డి,మన్నే రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులుకు అన్నప్రాసన్నం చేశారు.

# ఘనంగా మెప్మా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు




గూడూరు, వాస్తవ తెలంగాణ :గూడూరు పట్టణంలోని మెప్మా ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మెప్మా సి ఎం ఎం కవిత మాట్లాడుతూ మహిళలు పురుషులతో పాటు ఎలాంటి షూరిటీ లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రుణాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఇంకా ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాలను, అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని పారిశ్రామిక, వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు. మహిళలు తలచుకుంటే అన్ని రంగాల్లో పోటీలు పడి ప్రతిభావంతులవుతున్నారన్నారు. ప్రతి మహిళ కర్తవ నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించి అందరికి ఆదర్శంగా నిలిచేలా ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం పొదుపు మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలు, వివిధ రకాల ఆటల పోటీల్లో గెలిచిన విజేతలకు సీఎం ఎం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ మహిళా దినోత్సవ వేడుకల్లో మెప్మా సి ఓ లు సురేష్, లతా, టి ఎల్ ఎఫ్, ఎస్ ఎల్ ఎఫ్, ఓబీ లు,ఆర్ పి లు, ఎస్ హెచ్ జి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 150వ సైకిల్ ను అందజేసిన బొప్పన రాధ

చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ : మానవతా మూర్తి, కనిపించే దైవం,పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మరో మధర్ థెరిస్సా,హైదరాబాదు నివాసి బొప్పన రాధ మనస్పూర్తిగా అనుకునే సంకల్పం ఏది కూడా వెనుకాడదని నిరూపించిన మహోన్నతమైన మాతృమూర్తి బొప్పన. రాధ, ఏదైతే తన మనసు చెప్పిందో దానిద్వారా ఉభయ రాష్ట్రాల్లో కూడా ఒకటవ సైకిల్ తో మొదలైన రాధ ప్రయాణం ఈరోజు ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా 150వ సైకిల్ ని ఈరోజు లింగపాలెం మండలం లింగపాలెం గ్రామంలో పట్నాల. కనకారావు అనే వికలాంగునికి రాధ ఆర్థిక సహాయంతో ట్రై సైకిల్ అందజేయడం జరిగింది,రాధ గారి సేవలు అటు తెలంగాణ ఇటు ఆంధ్ర రాష్ట్రంలో కూడా ప్రతి కుటుంబానికి నేనున్నాను అండగా అంటూ మానసిక వికలాంగులకు,శారీరక వికలాంగులకు,ఒంటరి మహిళలకు అమ్మ అనే పిలిచే ప్రతి వ్యక్తికి నేనున్నానంటూ భరోసా కల్పించే గొప్ప మనసున్న వ్యక్తి బొప్పన. రాధ,ఇలాగే అంచెలంచెలుగా ఎవరి దగ్గర కూడా డొనేషన్స్ తీసుకోకుండా సారీస్ ఆన్లైన్ బిజినెస్ ద్వారా వచ్చే ప్రతి రూపాయిని కూడబెట్టుకుంటూ ఆపదలో ఉండే వారికి నేనున్నానంటూ భరోసా కల్పించే గొప్ప మనసున్న మాతృమూర్తి బొప్పన. రాధ,ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కార్యక్రమాలు ఒంటరి మహిళలకు కుట్టు మిషన్లు,అభాగ్యులకు ఆసరాగా దుస్తులు పంపిణీ,నిత్యవసర వస-త్తువులు పంపిణీ కొండజాతి ప్రాంత వాసులకు అనేక సహాయ సహకారాలు అందిస్తూ కొవ్వొత్తుల తయారీ వంటి పలు చేవృత్తులను కూడా ప్రజల ద్వారా చేయించి వాళ్ళ జీవనోపాధికి నిరంతరం తపనపడే ఏకైక వ్యక్తి ఎవ- రైనా ఉన్నారంటే ఉభయ రాష్ట్రాలలో కేవలం బోప్పన. రాధా ని చెప్పవచ్చు ఇలాగే ఈ రాధ గారు చేస్తున్న మహోత్క-రమైన కార్యాలు ఇంకా అనేకమందికి అనేక కుటుంబాలకు అండగా నిలవాలని రాధ గారికి ఆయుష్,ఆరోగ్యాన్ని అష్టైశ్వర్యాలను ఆ భగవంతుడు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.



# మహిళలు అందరికీ ఆదర్శప్రాయం

**పొనకా దేవసెనమ్మ**

గూడూరు, వాస్తవ తెలంగాణ: ఒక గ్రుహిణిగా ఉద్యోగినిగా ఇలా అన్నీ బాధ్యతలు నిర్వహించే మహిళ అందరికీ ఆదర్శ ప్రాయమని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మను గూడూరు రైల్వే స్టేషన్ అధికారుల అద్వర్యంలో రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆదర్శ మహిళగా గుర్తించి ఘనంగా సత్కరించారు గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ లో రైల్వే స్టేషన్ అధికారుల అద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మను ఆదర్శ మహిళగా గుర్తించి సమావేశంలో ఘనంగా సన్మానించారు. మెమొంటో అందజేసి అభినందించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ మహిళలు అన్నీ రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ఇంటికే పరిమితమయ్యే రోజులు కావని,ఇంటి పని చేస్తూనే వివిధ రంగాల్లో తమ ప్రతిభను కనపరుస్తున్నారని తెలిపారు. మహిళా ఉద్యోగినిలలు



స్వతహాగానే ధైర్య వంతులని పేర్కొన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా ఎదుర్కోవాలని సూచిస్తూ...ఏమైనా సమస్యలుంటే ఉన్నతాధికారుల ద్రుష్టికి తీసుకెళ్ళి పరిష్కరించుకోవాలని కోరారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. అనంతరం మహిళా ఉద్యోగినిలకు దేవసేనమ్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో స్టేషన్ సూపరిడెంట్ వెంకటేశ్వర రావు,యూనియన్ నాయకులు నాగరాజు,గోపి,డాక్టర్ శశి కుమార్,ఆర్. పి. ఎఫ్ సీఐ నందులాల్, వైకాపా నాయకులు గోపాల్ యాదవ్, జమల్ల వాసు,సురేష్ రెడ్డి,ముని,సాయి,తదితరులుపాల్గొన్నారు.

# పట్టిసం మహాశివరాత్రి వేడుకలలో లైవ్ శానిటేషన్

పట్టిసం వాస్తవ తెలంగాణ న్యూస్ : రాష్ట్రంలో పట్టిసం మహాశివరాత్రి వేడుకలకు చాలా ప్రత్యేకత ఉంది. శివరాత్రి పర్వదినాలలో మూడురోజులు జరిగే పట్టిసం తిరనాళ్ళు తిలకించడానికి ప్రపంచం నలుమూలాల నుంచి లక్షలాది మంది భక్తులు శ్రీశ్రీశ్రీ వీరేశ్వరస్వామి వారిని దర్శించుకోవడానికి వస్తుంటారు. గోదావరినది మధ్యలో దేవకూట పర్వతంపై స్వయంబుగా వెలిసిన వీరేశ్వరస్వామి వారి పుణ్యక్షేత్రం చాలా పురాతనమైనది. ప్రకృతి సోయగల నడుమ చుట్టూ పర్వతాలతో గోదావరినది మధ్య అత్యంత రామణీయంగా ఉన్న పట్టిసం ప్రాంతంలో లక్షలాది మంది భక్తుల సౌకర్యాలు, భద్రతను దృష్టిలో ఉంచుకొని శివరాత్రి వేడుకలు నిర్వహణ జిల్లా యంత్రాంగానికి కష్టమే. ముఖ్యంగా పట్టిసం వీరేశ్వరస్వామి వారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులను దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య నిర్వహణ చేయడం పంచాయతీ రాజ్ డిపార్ట్మెంటుకు ఒక సవాల్ అని చెప్పచ్చు. అయితే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పక్కా ప్రణాళికతో ఈసారి శివరాత్రి ఏర్పాట్లలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ 'లైవ్ శానిటేషన్ కార్యక్రమాలకు' శ్రీకారం చుట్టారు. పట్టిసం మూడు రోజుల తిరనాళ్ళలో రాత్రిపగలు పారిశు ధ్య నిర్వహణకు అందుబాటులో ఉండేవిధంగా 350 మంది పారిశు ధ్య కార్మికులను, 150 మంది పంచాయతీ రాజ్ సిబ్బందిని విధులకు ఉపయోగించారు. భక్తులతో రద్దీగా ఉన్న 10 పాయింట్స్ ముందస్తుగా గుర్తించి పారిశుధ్య కార్మికులను అదనంగా నియమించారు. మహిళా భక్తుల కోసం ఏర్పాటు చేసిన టాయిలెట్స్, స్నానపు గదుల దగ్గిర మహిళా పారిశుధ్య కార్మికులను వినియోగించి నీటి సమస్య, పారిశుధ్య నిర్వహణ లోపం లేకుండా చేసారు. భక్తులు



నడిచే ఇసుక తిన్నెల మార్గంలో తిని త్రాగి పడేసిన ప్లాస్టిక్ గ్లాసులు, పాలితిన్ కవర్లు, చెత్త కాగితాలు, ప్లేట్లు సత్వరమే శుభ్రపర్చేలా 'లైవ్ శానిటేషన్' కాన్సెప్ట్ పరిచయం చేసి ముందస్తుగా పారిశుధ్య కార్మికులకు శిక్షణ ఇచ్చారు. పట్టిసం వచ్చే భక్తులు పారిశుధ్య సమస్యతో ఇబ్బంది పడకుండా ఉండాలని, అలాగే సమూహంగా ఉ న్న భక్తులు పారిశుధ్య నిర్వహణ లోపం వలన వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని గ్రహించి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలు మేరకు ముందస్తు చర్యలు పతిష్టంగా చేపట్టమని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. లక్షలాది మంది భక్తులకు నేరుగా సేవలందించిన పారిశుధ్య కార్మికుల పనితీరుపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. మూడు రోజుల నుంచి తాము పడిన కష్టానికి ప్రజల నుంచి ప్రశంసలు పొందడం సంతోషంగా ఉందని జంగారెడ్డిగూడెం, చింతలపూడి, పరింపూడి, కొయ్యలగూడెం, బుట్టయిగూడెం తదితర ప్రాంతాల నుంచి వచ్చిన పారిశుధ్య కార్మికులు అన్నారు. ఇదిలా ఉంటే కొన్ని గ్రామ పంచాయతీలలో ఏకరూప దుస్తులు, కాస్మోటిక్స్ ఇవ్వడం లేదని, సకాలంలో వేతనాలు కూడా రావట్లేదని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ కి ఫిర్యాదు చేయడం కోసమేరుపు.

# యునైటెడ్ ఫోరం సభ్యులను కలిసిన మాజీ ఎమ్మెల్యే




**డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందిస్తున్న ఫోరం సభ్యులు**

గూడూరు : వాస్తవ తెలంగాణ :గూడూరు పెద్ద మశీదువీధిలో ఉన్న ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీస్ యునైటెడ్ ఫోరం కార్యాలయానికి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ విచ్చేశారు. ఫోరం సభ్యులను కలసి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు సహకరించాలని కోరారు. ఫోరం సభ్యులను పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, బడుగు బలహీన వర్గాలకు మేలు జరగాలన్నా తెలుగుదేశం పార్టీ గెలవాలన్నారు. పార్టీలోకి రావాలని, కలసి పనిచేద్దామని ఆహ్వానించారు. ఈ సందర్భంగా యునైటెడ్ ఫోరం సభ్యులు మిజీ ఎమ్మెల్యేకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో యు-నైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు దేగ రవి రాఘవేంద్ర, ఉపాధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్, రాష్ట్ర ఎస్టీ విభాగం సభ్యులు మాకాని వెంకటేశ్వర్లు, తిరుపతి జిల్లా ఎస్టీ అధ్యక్షులు గెర్రి చెంచయ్య, రాష్ట్ర యువత ఎస్సీ అధ్యక్షులు మణి, జిల్లా యువత అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మదారాబాదులో పోస్టాఫీస్ ను కొనసాగించాలి

**గ్రామస్తుల విన్నపం**

ఏ ఎస్ పేట ( వాస్తవ తెలంగాణ ప్రతినిధి ) : ఏఎస్పేట మండలం చిరమన పంచాయతీలోని మదరాబాదు గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఉ న్న పోస్ట్ ఆఫీస్ ను ఇతర ప్రాంతానికి తరలించవద్దని గ్రామంలోనే పోస్ట్ ఆఫీస్ ను కొనసాగించాలని గ్రామస్తులు మహిళలు కోరారు ఈ మేరకు గ్రామస్తులు మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి సుమారు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న మారుమూల గ్రామమైన మదారాబాదు గ్రామంలో 1959వ సంవత్సరంలో పోస్ట్ ఆఫీస్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అయితే అప్పటి నుంచి ఈ కార్యాలయం ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు గ్రామంలోని రైతులు వృద్ధులు వ్యవసాయ కూలీలు పొదుపు మహిళలు పోస్ట్ ఆఫీస్ లోనే ఖాతాలు ఏర్పాటు చేసుకుని నగదును జమ చేసుకుంటూ అవ-సరమైనప్పుడు తీసుకుంటూ ఉంటున్నట్లు తెలిపారు గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ లో నగదు పొదుపు చేసుకోవడం జరుగుతుందని ఎంతో ఉ పయోగకరంగా ఉందని గ్రామస్తులు తెలిపారు అయితే ఇటీవల మదారాబాదు గ్రామంలో ఉన్నటువంటి పోస్ట్ ఆఫీస్ ను వేరే ఇతర ప్రాంతానికి తరలిస్తున్నారని తెలియడంతో గ్రామంలోని మహిళలు



గ్రామస్తులు నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు గ్రామానికి రవాణా సౌకర్యం కూడా తక్కువగా ఉందని పేర్కొన్నారుగత కొన్ని సంవత్సరాలుగా పోస్ట్ ఆఫీస్ ప్రజలకు ఎంతో సౌకర్యార్థంగా ఉందని తెలిపారు కావున ఈ విషయాలను జిల్లా అధికారులు స్పందించి మదారాబాదు గ్రామంలోనే పోస్ట్ ఆఫీస్ ను కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు ఈ మేరకు ఇదే విషయాన్ని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డికి విన్నవించామని గ్రామ-స్తులు తెలిపారు గ్రామంలో పోస్ట్ ఆఫీస్ కొనసాగించే విధంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి చొరవ చూపాలని విన్నవించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సూపర్ సిక్స్ పథకాలు అద్భుతం

**చింతలపూడి టిడిపి అభ్యర్థి సొంగ. రోషన్ కుమార్.**

చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : చింతలపూడి మండలం

మల్లాయగూడెం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రోషన్ కుమార్ ఇంటింటికి తిరుగుతూ జనసేన టిడిపి ఉమ్మడి అజెండా సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా రోషన్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టిడిపి అధినేత చంద్రబాబు ప్రజలకు ఏవైతే ఉపయోగపడతాయో వాటిని క్షుణ్ణంగా అధ్యయనం చేసి సూపర్ సెక్స్ పథకాలు రూపొందించారని, ప్రజలను ప్రస్తుతం ఉన్న జగన్ ప్రభుత్వం నిత్యాసర వస్తువుల ధరలు పెంచి, రోడ్లను అధ్వానంగా తయారుచేసి, అభివృద్ధిని గాలికి వదిలేసిందని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు ని ముఖ్యమంత్రిని చేసుకుంటే మన రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, రాజధానిగా అమరావతిని మరల మనందరం చూసుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమం లో



చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు. ముత్తారెడ్డి, చింతలపూడి మండల పార్టీ అధ్యక్షులు మాటూరి. వెంకటరామయ్య, చింతలపూడి మండలం ప్రధాన కార్యదర్శి కోండ్రు. దేవా,గ్రామ సర్పంచ్ చీకటి. కవిత రమేష్ ,చీకటి మురళి, మోరంపూడి. సత్యనారాయణ ,మోరంపూడి. శంకరం, కంచర్ల బాబు తదితరులు

# తెలుగుదేశం అధికారం లోకి రాగానే టూరిజం గుర్తింపు.

**చెంచల బాబు**

ఉదయగిరి మార్చి 8 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఘటిక సిద్దేశ్వర క్షేత్రాన్ని పర్యాటక గుర్తింపు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తానని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచల బాబు యాదవ్ అన్నారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పుర-స్కరించుకొని శుక్రవారం సుప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన ఘటిక సిద్దేసనాన్ని దర్శించుకొని మండల ప్రముఖ నాయకులతో మాట్లాడుతూ ఎంతో విశిష్టత కలిగి ప్రకృతి రమణీయత ఉన్న ఘటిక సిద్దేశ్వర క్షేత్రాన్ని అభివృద్ధి పరచడమే తన ధ్యేయం అన్నారు. పర్యాటక గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అక్కడ ఉన్న మండల స్థాయి ప్రముఖ నాయకుల అందరితో సుదీర్ఘ చర్చలు జరిపారు. అనంతరం బయలుదేరి వెళ్లిప్రకాశం జిల్లా బైరవకోనలోని శివాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి, మాగుంట రాఘవరెడ్డి లతో కలిసి ప్రత్యేక పూజలు ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట ఉ



దయగిరి సీతారాంపురం మండలలాల కన్వీనర్ లు బయన్న, ప్రభాకర్, మాబాషా, చల్ల కొల్చు రమణయ్య, అంబటి మస్తాన్, భాస్కర్ రెడ్డి, బొగ్గవరపు మాలకొండయ్య, శివ నాయకులుఅభిమానులు ఉన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి

**భక్తులతో నిండిన శైవ క్షేత్రాలు**

ఉదయగిరి మార్చి8 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి పరిధిలో ఉన్న శైవక్షేత్రాలలో శుక్రవారం మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయగిరి పరిసర ప్రాంతాలలో ఉన్న శైవ క్షేత్రాలన్నింటిలోనూ భక్తుల సౌకర్యాల కోసంప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయగిరి లోని శివాలయం, బిజ్జంపల్లిలోని లింగాల దొన, కాశీనాయన ఆశ్రమం, సీతారామపురం మండలంలోనిఘటిక సిద్దేశ-్వరం పొలం గారి పల్లి,రామయ్య స్వామి ఆశ్రమం,ప్రకాశం జిల్లా సిఎస్ పురం మండలం భైరవకోన లలోని శివాలయాలుభక్తులతో నిండిపోయాయి. ప్రతి శివాలయంలోనూ భక్తుల కోసం ఉచిత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మజ్జిగ పంపిణీలు మంచినీళ్ల పంపిణీలు విరివిగా చేపట్టారు. ప్రతి సైవక్షేత్రంలోనూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అటవీ శాఖ అధికారులు పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. రాజకీయ నాయకులు ప్రముఖులుదర్శనానికి వస్తున్నందున సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు పాటించారు. పరిసర ప్రాంతాల్లోని సైవక్షేత్రాలకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను సైతం ఏర్పాటు చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది శివరాత్రి



ఉత్సవాలకు హాజరైన భక్తుల సంఖ్య అత్యధికమని ఆయా దేవాలయాల నిర్వాహకులు తెలియజేశారు. ప్రకాశం జిల్లా భైరవకోన శైవ క్షేత్రానికి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి, మాగుంట రాఘవరెడ్డి వారితోపాటు ఆలయ కమిటీ చైర్మన్ లు దర్శించుకున్నారు. జాగారం సందర్భంగా రాత్రిపూట ఉండే భక్తుల ప్రత్యేక శిబిరాలు ఆయా ఆలయాల చుట్టూ దేవాలయ కమిటీ ఏర్పాటు చేశారు. ఎక్కడికి అక్కడ ఆహారం తాగునీరు అందుబాటులో ఉంచడంతోపాటు పోలీసులకు సహాయంగా ప్రత్యేక వాలంటీలను సైతం ఏర్పాటు చేసి పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టారు. శివరాత్రి పర్వదిన సందర్భంగా ఉ దయగిరి పరిసర ప్రాంతాల్లో ఉన్న శివాలయాలు నూతన శోభన సంతరించుకోవడంతో పాటు శివన్నమస్మరణతో మారుఎ-్మోగిపోయాయి.

# ప్రైవేట్ పార్సిల్ వాహనాల వలన ప్రతి రోజు ట్రాఫిక్ ఇబ్బందులు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల కేంద్రమైన ఉదయగిరి బస్టాండ్ సెంటర్లో ప్రైవేటు పార్సిల్ వాహనాల వలన ప్రతిరోజు ట్రాఫిక్కు ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.. గోడౌన్ల దగ్గర వాహనాన్ని నిలిపి సరుకులను రవాణా చేయాల్సిన పార్సిల్ వాహనాలు తమ ఇష్టానుసారంగా ఉ దయగిరి బస్టాండ్ సెంటర్లో ట్రాఫిక్కు అంతరాయం కలిగించే విధంగా భారీ వాహనాన్ని రోడ్డుకు మధ్యలో నిలిపివేసి అక్కనుండి దుకాణాల్లో సరుకులను రవాణా చేస్తున్నారు.. రవాణా ఖర్చులు మిగిల్చుకోవాలనే ఉద్దేశంతో చేస్తున్న పనుల వలన బస్టాండ్ సెంటర్లో ట్రాఫిక్కు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది.. ప్రజలకు ఎంత అసౌకర్యంగా ఉన్నా కూడా వారు అవేమి పట్టించుకోకుండా తమ ఇష్టానుసారం ప్రవర్తించడం ప్రజలకు ఇబ్బందికరంగా మారింది.. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి ప్రైవేటు పార్సిల్ వాహనాలను వారికి కేటాయించిన డెలివరీ పాయింట్ల వద్దనే వస్తువులు అన్లోడ్



చేసుకునే విధంగా చర్యలు చేపడితే ట్రాఫిక్ ఇబ్బందులు కొంతవరకు తీరతాయని ప్రజలు కోరుతున్నారు.

# టిడిపి నాయకులకు చంచల బాబు యాదవ్ దిశా నిర్దేశం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ గురువారం ఉదయగిరి పట్టణంలోని ఆయన అతిథి గృహనికి వచ్చారు ఉదయగిరి మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చింతనబోయిన బయన్న పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆయనను కలిశారు మళ్లీ ఉదయగిరిలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చంద్రబాబు యాదవ్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఉదయగిరి పరిశీలకుడిగా బొమ్మిరెడ్డి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :వైసిపి ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిశీల కుడిగా బొమ్మిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నియమితులయ్యారు ఈ మేరకు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది ఆయన ఆత్మకూర్ మాజీశాసనసభ్యులు బొమ్మిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సుందర్ రామిరెడ్డి కుమారుడని గతంలో జడ్పీ చైర్మన్ గా వ్యవహరించిన అనుభవం ఉంది అని అన్నారు



# పుల్లాయపల్లి గ్రామ పంచాయతీ లో వీధి దీపాలకు మరమ్మతులు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండల పరిధిలోని పుల్లాయపల్లి గ్రామ పంచాయతీ లోనీ గ్రామాల్లో వీధి దీపాలు మరమ్మతులు మరియు పూర్తిగా కాలిపోయిన వాటి స్థానం లో కొత్త దీపాలు అమర్చారు. గ్రామం లోని మసీదు వద్ద కూడా రిపేర్ చేపించినట్లు సర్పంచ్ క్రిష్ణా రెడ్డి తెలిపారు .వారు మాట్లాడుతూ రాబోవు రంజాన్ మాసం లో రాత్రి పూట మసీదు కు వీళ్ళే ప్రజలు ఇబ్బంది పడకుండా మసీదు వద్ద కూడా మరమ్మత్తు చేసినట్లు తెలిపారు. పల్లెలో ప్రజలకు ఇబ్బంది పడకుండా ఇలా వీధి దీపాలు మరమ్మతు పనులు చేపట్టినట్టు తెలిపారు. పంచాయతీ ఆర్థిక సంఘం నిధులతో మరెన్నో కార్యక్రమంలు చేస్తామని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# నా సోదరీమణులకు మనస్ఫూర్తిగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**వరల్డ్ ఉమెన్స్ డే సందర్భంగా మహిళలకు ఘన సన్మానం.**
**రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి.**



నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :ప్రపంచ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా వైసీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో వరల్డ్ ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు. జిల్లా వైస్సార్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, కార్పొరేటర్ మొయిల్లా గౌరీ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నగర మేయర్ కోట్లూరు స్రవంతి, నగర వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ మహమ్మద్ ఖలీల్ అహ్మద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలువురు మహిళ ప్రజా ప్రతినిధులను, వివిధ రంగాలకు చెందిన మహిళ సోదరీమణులను రూరల్ వైస్సార్సీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మహిళా దినోత్సవాన్ని పరిష్కరించుకొని కార్యక్రమానికి హాజరైన సోదరీమణులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా నా సోదరీమణును మనస్ఫూర్తిగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోదరీమణులు భవిష్యత్తులో అన్ని రంగాలలో అత్యున్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు రూరల్ వైసీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రాజకీయ రంగంలోకి మరింత రెట్టింపు చైతన్యంతో మహిళామణులు



ఆరంగ్రేటం చేయాలని తాను కోరుకుంటున్నానని వైసీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇంతమంది సోదరీమణులను గౌరవప్రదంగా సత్కరించే అవకాశం నాకు రావడం సంతోషంగా ఉందని రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. సమాజంలో మహిళలకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి అన్ని సంక్షేమం పథకాలలో, 50 శాతం నామినేటెడ్ పదవుల్లో అత్యధిక ప్రాధాన్యతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇవ్వడం జరిగిందని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి గుర్తు చేశారు. ప్రతి మహిళా ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా సాధికారత సాధించే లక్ష్యంతో సీఎం జగనన్న సారధ్యంలోని వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. వరల్డ్ ఉమెన్స్ డే సందర్భంగా మహిళా జర్నలిస్టు ధనలక్ష్మిని జిల్లా వైస్సార్సీపీ కార్యాలయంలో అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్స్ దాసరి అమృత, కువ్వాకొల్లు విజయలక్ష్మి, సయ్యద్ మొబినా, కామాక్షమ్మ, మండల వైఎస్ఆర్సిపి జెసిఎస్ కన్వీనర్ మొయిళ్ళ సురేష్ రెడ్డి, కార్పొరేటర్ మూలే విజయ భాస్కర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు లంక రామ శివారెడ్డి, ఏసు నాయుడు నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, పుల్లూరు చంద్రమౌళి, కొండేటి నరసింహారావు, బెల్లంకొండ వెంకయ్య, తదితరులు

# పారిశుద్ధ్య కార్మికులసేవలు వెలకట్టలేనివి

**పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం నా అదృష్టం**
**రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల**

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో పారిశుద్ధ్య కార్మికులను నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. జిల్లా సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కాకుటూరు లక్ష్మీసునంద ఆధ్వర్యంలో శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులను సన్మానించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించే కార్యక్రమానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రూ-రల్ వైసీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సన్మాన గ్రహీతలైన పారిశుద్ధ్య కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి సమాజంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు ఈ ప్రపంచంలో ఇంకెవ్వరు చేయలేరని, వారు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని చెప్పారు. పారిశుద్ధ కార్మికులను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారిని ఘనంగా సత్కరించే అవకాశం నాకు రావడం అదృష్టంగా భావిస్తున్నానని నెల్లూరు రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించే కార్యక్రమం ఉందని జిజిహెచ్ఎస్ కోఆర్డినేటర్ లక్ష్మీ సునంద చెప్పగానే వేరే పనులకు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ పారిశుద్ధ్య కార్మికుల సేవలకు కచ్చితంగా విలువ ఇవ్వాలన్న ఉద్దేశంతో ఈ సన్మాన కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందని వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. నేటి సమాజంలో పారిశుద్ధ్య కార్మికులను దేవతామూర్తులు అనడంలో అతిశయోక్తి లేదని తాను అభిప్రాయ పడుతున్నానని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి మహిళకు ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. పారిశుద్ధ్య కార్మికులకు అన్నివిధాల మేలు చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల పిల్లలు



మంచి ఉన్నత చదువులు చదివి సమాజంలో అత్యున్నత శిఖరాలు చేరుకోవాలని మనస్ఫూర్తిగా భగవంతుడ్ని కోరుకుంటున్నానని నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి శాసనసభ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. పారిశుధ్య కార్మికుల పిల్లలు పారిశుద్ధ్య కార్మికులుగా రాకూడదని, వారు మంచిగా చదువుకొని సమాజం తో పాటు వారి తల్లిదండ్రులు కూడా గర్వపడేలా ఎదగాలనేదే నా అభిమతం అని వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జీజీహెచ్ఎస్ లో వైసీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కేక్ కట్ చేసి మహిళలందరికీ అంతర్జాతీయ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్న మహిళలు, ఎఫ్ఎన్ఓలో పనిచేస-్తున్న 400 మంది మహిళలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, %++ను% కోఆర్డినేటర్ కాకుటూరు లక్ష్మీసునంద, కార్పొరేటర్లు మొయిళ్ళా గౌరీ, దాసరి అమృత, జీజీహెచ్ఎస్ ఇన్చార్జి సూపరింటెండెంట్ గంగాధర్, డిప్యూటీ సూపరింటెండెంట్ మస్తాన్ భాషా, ఆర్ఎంఓ కళారాణి, నర్సింగ్ సూపరింటెండెంట్స్ సువార్త, రేచల్, గిరిజమ్మ, తదితరులతోపాటు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, నెల్లూరు మదన్ మోహన్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, సన్నపరెడ్డి వెంకటసుబ్బారెడ్డి పారిశుద్ధ్య కార్మికులు, ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది, నర్సింగ్ కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆనంకు సర్వేపల్లి ?



నెల్లూరు(ప్రభాకర్ మేకల//వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :ఉమ్మడి నెల్లూరు జిల్లాలో తలపండిన రాజకీయాలలో ఆనం కుటుంబం ఒకటి ఆ కుటుంబంలో ఆనం వెంకట రెడ్డి దగ్గర నుంచి ప్రస్తుతం మాజీ మంత్రి వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోను విభజన ఆంధ్రప్రదేశ్ లోను వివిధ పదవులు ఆ కుటుంబంలో అనుభవించారు ఆ కుటుంబ వారసుడైన ప్రస్తుత వెంకటగిరి మాజీ శాసనసభ్యుడు ఆనం రామనారాయణ రెడ్డి మచ్చలేని నాయకుడిగా ఉన్నారు నిన్నటి వరకు వెంకటగిరి శాసనసభ్యుడిగా ఉన్న ఆనం రామనారాయణ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ టిక్కెట్టు మీద గెలిచి పార్టీ లో బేదాభిప్రాయాలు వచ్చి 6నెలలు కిందట పార్టీ ని వీడారు తరువాత నారా లోకేష్ యువగలం జరుగుతున్న తరుణంలో నెల్లూరులో ఆయన తో కలిసి తిరిగారు తదనంతరం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అయోమయంలో ఉన్న ఆత్మకూరు నియోజకవర్గానికి ఇంచార్జ్ బాధ్యతలు అప్పజెప్పారు అప్పటి నుంచి నియోజకవర్గంలో అనేక శుభ ,అశుభ కార్యక్రమాలకు హాజరవుతు కార్యకర్తలకు నేనొచ్చానంటూ భరోసా ఇచ్చారు కార్యకర్తల్లో ఉత్సహం కూడా వచ్చింది గత రెండు నెలల నుండి నియోజకవర్గానికి దూరమయ్యారు పార్టీ అధిష్టానం దగ్గర తిరిగి నాకు వెంకటగిరి ఇవ్వాలని ఆయన కోరడం జరిగింది .సందిగ్ధంలో ఆనం రామనారాయణ రెడ్డి కోసం ఉమ్మడి నెల్లూరు జిల్లాలో నాలుగు సీట్లు ప్రకటించకుండా ఉన్నారు ప్రస్తుతం జిల్లాలో ఎప్పటి నుంచో చర్చ జరుగుతున్న సర్వేపల్లి నియోజక వర్గం కు ఇంచార్జ్ గా ఉన్న సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆ నియోజకవర్గంలో 4సార్లు పోటీ చేసి ఓటమి చెందారు ప్రస్తుతం ఈ ఎన్నికల్లో తిరిగి అతనికే వస్తుందన్న సందర్భంలో అనేక రాజకీయ సమీకరణాలు దృశ్య ఈ సీటును ఆనం రామనారాయణ రెడ్డి కి ఇస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు దీనికి అధిష్టానం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం ఇకపోతే ఆత్మకూరు నియోజకవర్గానికి ఆయన కుమార్తె కైవల్యా రెడ్డి పేరును అధిష్టానం సూచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# కళ్యాణమహోత్సవంలో ఎమ్మెల్యే మేకపాటి



ఆత్మకూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :మహాశివరాత్రిని పురస్కరించుకుని ఆత్మకూరు పట్టణంలోని శివాలయంలో శ్రీ అన్నపూర్ణాసమేత శ్రీ విశ్వేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవానికి ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెల్లూరు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ పరిశీలకులు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డితో కలసి శివాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి స్వామి, అమ్మవార్ల కళ్యాణమహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే మేకపాటిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ మహాశివుడిని మనసారా కోరుకున్నామని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలన కొనసాగేలా ఆశీర్వదించాలని ఆ దేవదేవుడిని కోరుకున్నట్లు తెలిపారు.

# నేటితో మల్లన్న గుట్ట బ్రహ్మోత్సవాలు



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామం లో మల్లన్న గుట్టపై వెలసి ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి (చిన్న శ్రీశైలం) మహాశివరాత్రి పురస్కరించుకొని బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రావణ నక్షత్ర యుక్త కుంభ లగ్న శుభముహూర్తాన ధనలక్ష్మి యమ్ నర్సింహా దంపతులు సహకారం తో యంత్రస్థాపన మహానంది ప్రతిష్ట దృష్ట కుంభము అష్టదిక్పాల బలిహార కార్యక్రమం జరిగినది. అనంతరం బేతోజు సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి అర్చక బృందంతో గణపతి పూజ సస్తివాచన బ్రహ్మోత్సవ ప్రారంభ ధజ- రోహణ రుద్రాభిషేకంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున స్వామి భక్తులు,గ్రామ పెద్దలు అధికారులు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

# మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న రామ్ రెడ్డి చరణ్ రెడ్డి



ఖమ్మం వాస్తవ తెలంగాణ : తీర్థాల మా శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు రామ్ రెడ్డి శ్రీ చరణ్ రెడ్డి గారికి బోడ వెంకన్న బానోత్ కిరణ్ వెంకట్ నారాయణ మధు ఉపేందర్ ప్రసాదం అందజేయడం జరిగినది అదేవిధంగా కొంతమంది ఫోటోలు దిగిన అభిమానులు

# టీడీపీ హయాంలోనే మహిళలకు అగ్రతాంబూళం



**నెల్లూరు టీడీపీ జిల్లా ఆఫీస్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు.**

**-మహిళానేతలతో కలిసి కేక్ కట్ చేసిన మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ.**

నెల్లూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) : మహిళలకు అన్నింటా సమానహక్కులు కల్పించిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీయేనని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని టీడీపీ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో పాటు మహిళానేతలతో కలిసి నెల్లూరు టీడీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. మహిళానేతలతో కలిసి వారు కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. మహిళాదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ నారాయణను వారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో పరిశ్రమల్లో పని చేసే మహిళలు అనేక ఇబ్బందులు పడేవారన్నారు. టైమింగ్, సెక్యూరిటీ, వసతులు లేక అవస్థలు పడ్డారన్నారని తెలిపారు. ఈ సమస్యలన్నింటీపై 1910లో మహిళలంతా ఏకమై చేసిన ఉద్యమ ఫలితంగానే నేడు అంతర్జాతీయ మహిళాదినోత్సవం జరుపుకొంటున్నామని వివరించారు. మొదట ఆదివారం జరుపుకొనే వారని... అయితే అలా కాకుండా అంతర్జాతీయంగా ఒకే రోజు నిర్వహించాలని మార్చి 8వ తేదీన నిర్ణయించారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌టీ రామారావు, నారా చంద్రబాబునాయుడు మహిళలకే అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మహిళాభ్యుదయం జరిగితేనే రాష్ట్రం డెవలప్ అవుతుందని టీడీపీ ప్రభుత్వం నమ్ముతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్, ఆస్తిహక్కులో సమానవాటా కల్పించింది కూడా తెలుగుదేశంప్రభుత్వమేనని చెప్పారు. మహిళల సమస్యలను చట్టసభల్లో వినిపించే అవకాశం కల్పించేందుకు టీడీపీ పాలనలో ప్రాధాన్యత ఇచ్చామన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 88 లక్షల పొదుపుగ్రూపులను ఏర్పాటు చేయించి. వారి ఆర్థిక స్వాలంభనకు కృషి చేసింది కూడా టీడీపీ ప్రభుత్వంలోనేనని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు మరిన్ని అభ్యున్నదయ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి. వారికి అగ్రతాంబూళం అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం టీడీపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడారు నేడు మహిళలు అన్నీ రంగాల్లో ముందుండడం సంతోషకరమన్నారు. కుటుంబ భారంతో పాటు ఉద్యోగ బాధ్యతలను సమానంగా తీసుకునిరాగలిగే మహోన్నత వ్యక్తి మహిళ మాత్రమేనని తెలిపారు. చదువులో ఆడబిడ్డలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. టీడీపీ ప్రభుత్వంలో మహిళలను అన్ని విధాలా ఆదుకునేందుకు అవకాశాలు కల్పించామని చెప్పారు.

# శివాలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించిన దయాకర్ రెడ్డి దంపతులు



కూసుమంచి వాస్తవ తెలంగాణ :తీర్థాల సంగమేశ్వరుడు, కూస- ుమంచి గణపేశ్వరాలయాలను సందర్శించిన దయాకర్ రెడ్డి దంపతులు నియోజకవర్గ ప్రజలందరినీ చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు ఖమ్మంరూరల్ : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పాలేరు నియోజకవర్గంలోని పలు శైవక్షేత్రాలను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాలలోని సంగమేశ్వరుని ఆలయం, కూస- ుమంచిలోని గణపేశ్వరాలయం, జక్కేపల్లిలోని బాల కోటేశ్వరస్వామి ఆలయాలను సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. కూసుమంచిలో శివలింగానికి పాలాభిషేకం చేసి, భక్తుల కోసం ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత నియోజకవర్గంలోని పలు శివాలయాలను సందర్శించి.. నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ పరమ- ేశ్వరుడిని మొక్కుకున్నారు. మంత్రి పొంగులేటి ప్రత్యేక శ్రద్ధతో అన్ని ఆలయాల వద్ద విస్తృత ఏర్పాట్లు చేయించారని దయాకర్ రెడ్డి తెలిపారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేలా నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టారని అన్నారు. జాతరల్లో లోటుపాట్లు తలెత్తకుండా సంబంధిత అధికారులతో సమీక్షిస్తున్నారని వివరించారు. భక్తులంతా సంతోషంగా స్వామివారిని దర్శించుకుని, సురక్షితంగా ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. దయాకర్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు తదితరులు ఉ

# క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ఆర్మూర్ మార్చ్ 08 వాస్తవ తెలంగాణ న్యూస్ :చేపూర్ లోని క్షత్రియ ఇంజనీరింగ్ కాలేజీ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవన్నీ



ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని వైస్ చైర్మన్ అల్జాపూర్ లక్ష్మినారాయణ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సెక్రటరీ మరియు కరెస్పాండంట్ అల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ మన సనాతన హిందూ దేశంలో స్త్రీ కి అత్యున్నత స్థానాన్ని ఇవ్వడం జరిగిందని.. స్త్రీని పూజించే సంస్కృతి భారత దేశంలో తప్ప మరెక్కడా లేదని,యత్ర నార్యస్తు పూజ్యంతే- రమంతే తత్ర దేవతాః! ఎక్కడ స్త్రీలు పూజింప బడతరో,అక్కడ దేవతలు నివసిస్తారని మనకు తెలిసిన విషయం అని తెలియజేసారు. ట్రెజరర్ గంగాధర్ మాట్లాడుతూ మాతృదేవో భవ: అని తల్లిని మొదటి స్థానంలో నిల్పి స్త్రీని ఆరాధించే సంస్కృతి మన దేశంలో ఉన్నందుకు మనం చాలా గర్వంగా భావించాలని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రొఫెసర్ యశస్విని, హెచ్ ఓ డి స్వప్న మరియు ఇతర మహిళా భోదన సిబ్బంది మహిళా మణుల గురించి అలాగే తమ జీవన ఒడిదుడుకులను సంభోదించడం జరిగింది. ఈ సందర్బంగా మహిళా సిబ్బందిని కళాశాల యాజమాన్యం సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్కె పాండే, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్, డైరెక్టర్ వీరేంద్ర, పరీక్షిత్, ఐశ్వర్య, వివిధ విభాగల హెచ్ ఓ డి లు,భోదన మరియు భోదనేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కూసుమంచి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు




కూసుమంచి వాస్తవ తెలంగాణ: మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా కుసుమంచి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ గారు, క్యాబినెట్ సెక్రటరీ గౌళ్ళరాధాకృష్ణమూర్తి గారు, క్యాబినెట్ ట్రెజరర్ మాశెట్టి వరప్రసాద్ గారు, దంపతులుగా విచ్చేసి కుసుమంచి శివుని దర్శించుకొని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు, అలాగే శివాలయం గుడికి ఒక బీరువా, ఐరన్ టేబుల్, మూడు కుర్చీలు జిల్లా గవర్నర్ గారి క్యాబినెట్ సమక్షంలో అందజేయడం జరిగినది అలాగే ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కూసుమంచి గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్ మరియు గుడి ఏఈఓ మేడం గారికి, గుడి చైర్మన్ మేడం గారికి, వాసవి క్లబ్ మహిళలకు చిరు సత్కారాలు జరుపుకున్నాము ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొత్తూరు కిషోర్ గారు, జిల్లా డిస్టిక్ ఆఫీసర్ అర్వపల్లి రామకృష్ణ గారు, అర్వపల్లి సత్యనారాయణ గారు, రిజయన్ సెక్రటరీ ఓలేటి కోటేశ్వరావు గారు, క్లబ్ అధ్యక్షులు నకరికంటి జనార్ధన్ గారు, మరియు క్లబ్ పెద్దలు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా నిర్వహించాము

# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు



కూసుమంచి వాస్తవ తెలంగాణ : మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలు శివనామస్మములతో మారిమోగినాయి తెల్లవారుజామున నాలుగు గంటల నుండి ప్రత్యేక పూజలు జరిపి కూసుమంచి కూసుమంచి లోని గణితేశ్వరాలయం నందు శేషగిరి శర్మ పూజారి ఆధ్వర్యంలో మరియు చౌటుపల్లి చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో నరేంద్ర చారి పూజ నిర్వహించి అభిషేకం నిర్వహించారు భక్తులతో దేవాలయాలు కిటికీలాడిన ఎలాంటి అసౌకర్యం కలకుండా మంచినీరు పులిహోర మజ్జిగ ప్యాకెట్లు దాతల సహకారంతో అందించారు

# బాక్స్ క్రికెట్ ఫుట్బాల్ గ్రౌండ్ ను ప్రారంబించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్ (జిహెచ్ఎంసి): అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్లో ఫుల్ టాస్ బాక్స్ క్రికెట్ మరియు ఫుట్బాల్ అకాడమీ ప్రారంభించిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ నిర్వాహకులు నరసింహ శివరాత్రి శుభ సాయంత్రం వేళ బాక్స్ క్రికెట్ ఫుట్బాల్ గ్రౌండ్ ఓపెన్ చేసినందుకు సంతోషపడ్డాను అని మైనంపల్లి హనుమంతరావు తెలియపరిచారు. చిన్నపిల్లలకు క్రీడాకారులకు ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డాడు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, పుట్నాలకృష్ణ,దేవేందర్, వెంకటేష్,నక్క పెంటయ్య, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు డిప్యూటీ కమిషనర్ పై పెట్టిన ఎస్సీ ఎస్టీ కేసు పై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు





వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్, (జిహెచ్ఎంసి):అల్వాల్ లోని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు నివాసంలో మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా కార్యకర్తలు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ రద్దు చేయాలని మున్సిపల్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పట్ల అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా ఆయనపై పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. దళితుల పేరు చెప్పుకొని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని మరోసారి ఇలాంటి సంఘటనలు పూర్ణరావృత్తమైతే బిఆర్ఎస్ నాయకులు చేసిన అక్రమాలను బయటపెడతామని హెచ్చరించారు. మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ పై పోలీస్ స్టేషన్లో పెట్టిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యలను తీర్చే డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ డివిజన్లోని కాంగ్రెస్ పార్టీ మూడు 132,134,135 డివిజన్లోని నాయకులు అధ్యక్షుడు నిమ్మల అశోక్ రెడ్డి,ఉదయ్ కుమార్, గాయత్రి,భవిత,మల్లికార్జున్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రైతులు జాగ్రత్త

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం : ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డి జిల్లాలలో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి మండలాల్లోని అన్ని ప్రాంతాల్లో ఇవాళ ఉదయం నుంచి 23 నుంచి 30 ఏళ్ల వరకు ఉష్ణోగ్రతలు సాయికి పెరుగుతున్నాయని వాతావరణ శాఖ పేర్కొన్నారు. క్రమంలో రైతులు ఎండలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు అందుబాటులో ఉండాలని తెలిపారు.



## శివపార్వతులకు ప్రత్యేక పూజలు



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శుక్రవారం శివపార్వతుల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మద్దుల బాల్ రెడ్డి, యువత నాయకులు చెన్నం శెట్టి ఉదయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## పసరు అది జ్యోతి వాస్తు విద్యాపీఠంలో శివరాత్రి వేడుకలు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి మండలం పసలవాదిలోని శ్రీ జ్యోతి వాసు విద్యాపీఠంలో మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి ఉదయం 5 గంటల నుంచి భక్తులు 20.6 అడుగుల భారీ బస్మ లింగానికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. విద్యార్థులు వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి వైదిక పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు జరిగాయి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సంగారెడ్డి భక్తులందరూ ఒకటే కదా ఎండను కూడా లేక చేయకుండా క్యూలైన్లలో భక్తులు భారీ శంకరు నిల్చున్నారు



తదనంతరం తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

## పటాన్ చెరువులో మహిళ దినోత్సవ వేడుకలు

పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండల పరిషత్తు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పిటిసిలు ఐకెపి ఉద్యోగులు, మహిళలతో కలిసి మహిళ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, కార్యాలయ ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.



## ఇసోజిపేటలో సి.సి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభంలిసీనియర్ నాయకులు గోవర్ధన్.



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ రవికుమార్: పుల్కల్ మండల పరిధిలోని ఇసోజిపేట గ్రామంలో ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ క్రింద పది లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ పనులను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయకుని గోవర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు గ్రామాన్ని ఏం మాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. మన ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ గెలిచిన అనంతరం ఆయన ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు. మన మండలంలోనే ఇసోజిపేట గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలపాలన్నదే తమ ఉద్దేశమని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి. సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి .మాజీ సర్పంచ్ దశరథ్ రెడ్డి .ఎంపీటీసీ నాయకుని రవికుమార్. గ్రామ అధ్యక్షుడు మున్నూరు మాణిక్యం. పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ. మాజీ ఉపసర్పంచ్ చాకలి ఎల్లయ్య. గణపతి .నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లి శివాను నామస్వరంతో మార్మోగిన శివాలయం



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ ప్రతినిధి బీమాణిక్యం :సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోతిరెడ్డిపల్లి లో వెలసిన కేతకి సంగమేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన శివానమసరంతో మారం రోగింది. ఉదయం నుంచి భక్తులు వేల సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుని ఆలయంలో అభిషేకాలు పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో భక్తులు ఆలయ ప్రాంగణంలో ఉపవాస దీక్షలు విడిచిపెట్టారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నాగరాజు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో ప్రజలు గుడికి కొలువుదీరినారు.

## బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు

అమీన్పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు. పరమశివుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను సన్మానించారు. హాజరైన మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు.



## బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

అమీన్పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు శుక్రవారం దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించినారు. పరమశివుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను సన్మానించారు.



## భక్తజన సంద్రంతో బీరంగూడ మల్లికార్జున స్వామి ఆలయం









-అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:శివరాత్రి సందర్భంగా బీరంగూడ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రతియేట నిర్వహించే ఉత్సవాలకు ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. ఈ ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసి నట్లు ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్,ఆలయ ఈవో శశిధర్, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఈనెల 8న జాతర ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జాతర విజయవంతానికి సూచనలు చేశారు. కళాకారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో కనుల పండువగా ఉత్సవాలు నిర్వహించారు. దేవాలయం ముందు క్యూలైన్ల కోసం భారీ కేడ్లు నిర్మించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తాగునీరు,మరుగుదొడ్లు, మూత్రశాలలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. వాహనాల కోసం పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నారు. గుట్టపై వెళ్లడానికి రోడ్డు మరమ్మతులు చేపట్టారు. ఆలయ ఆవరణలో వ్యాపారులు నిన్న రాత్రి నుండి షాపులు ఏర్పాటు చేసుకుంటున్నారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలయ ఆవరణలో చలువ పందిళ్లు, త్రాగు నీరు వంటి సౌకర్యాలు ఏర్పటు చేశారు. పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాట్లు చేసన్నది. ఉత్సవాలకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరు కాగ స్థానిక నాయకులు అధికారులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు శివరాత్రి పర్వదిన వుత్సవాలు విజయవంతంగా చేసిన అధికారులకు ప్రజాప్రతినిధిలకు భక్తులు ఆలయ ఈవో శశిధర్, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనది. ప్రభుత్వ రవీంద్ర మోడల్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం. డి.అంజయ్య మండల విద్యాధికారి.







సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశిపేట పట్టణంలొ గురువారం రాత్రి ప్రభుత్వ రవీంద్ర మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవాన్ని నిర్వహించారని మండల విద్యాధికారి డి. అంజయ్య తెలిపారు. సమాజ నిర్మాణములు విద్యార్థి జీవితాన్ని మార్చడంలో ఉపాధ్యాయులపై పాత్ర కీలకమైనదని బాగా పనిచేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు జీవితాంతం గుర్తుంచుకొంటారని రవీంద్ర మోడల్ పాఠశాలలు కార్పొరేట్కు దీటుగా విద్యార్థులకు విద్యను అందిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కీర్తనను ఉపాధ్యాయులను మండల విద్యాధికారి డ సంస్థ అంజయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి రుద్రప్ప ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్, ఖదీర్, బాబు కీర్తన, అన్నపూర్ణ అనంతరం, ఉపాధ్యాయులు నిజాం పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డి.అంజయ్య. మండల విద్యాధికారి బహుమతులు అందజేశారు.

## మెదక్ జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మహా శివరాత్రి ని పురస్కరించుకొని వైభవంగా ప్రారంభమైన ఏడుపాయల జాతర



మెదక్,వాస్తవ తెలంగాణ న్యూస్: శుక్రవారం ఏడుపాయల జాతర వనదుర్గ అమ్మవారి కి ప్రభుత్వం తరుపన పట్టువస్త్రాలుసమర్పించిన కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావ్ దంపతులు , పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన వేద పండితులు పాలకమండలి సభ్యులు అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు వేదమంత్రాలతో పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు కల్పించి తీర్థప్రసాదాలు అందించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఏడుపాయల జాతరను ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశామన్నారు మూడు రోజులపాటు జరిగే ఈ జాతరలో తొలిరోజు మహాశివరాత్రి సందర్భంగా ప్రారంభమైన ఈ జాతర కోసం భక్తి పారవశ్యంతో ఆధ్యాత్మిక చింతనతో భక్తులు తాకిడి క్రమీపి పెరుగుతుందని ఆ నవదుర్గ అమ్మవారిని దర్శించుకుని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావ్ మీడియాతో మాట్లాడుతూ కనివిని ఎరుగని రీతిలో జాతర ఏర్పాట్లు చేశాం. జాతర బ్రహ్మండంగా జరగాలని అమ్మవారిని మొక్కుకోవడం జరిగిందని అన్నారు అంగరంగ వైభవంగా భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా ఏర్పాట్లు చేశామని వివరించారు. ఏడుపాయల ను అన్ని విధాల అభివృద్ధి చేస్తాం మూడు రోజుల పాటు అందుబాటులో ఉంటూ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తానని భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా జాతర విజయవంతం చేయాలని అధికారులు ఆదేశించారు మెదక్ కుటుంబ సభ్యులకు ఏడుపాయల జాతర మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమాదేవి, ఆలయ చైర్మన్ బాల గౌడ్, ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి మందిరం హనుమాన్ నగర్ సదాశివపేట మహాశివరాత్రి వేడుకలు

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి మందిరంలో హనుమాన్ నగర్. మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. అర్చకులు. శివకోటి స్వామి శివరాత్రి పర్వదినం సందర్భంగా రుద్రాభిషేకం మరియు శివపార్వతుల కళ్యాణం 8 గంటలకు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులు అందరూ ఈ కార్యక్రమానికి పాల్గొనాలని పిలుపునిచ్చారు ఆలయ కమిటీ అధ్యక్షులు. ఈశ్వరయ్య. రత్నా రెడ్డి గారు పాల్గొనడం జరిగింది



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028